


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 12 | జూలై | 2026 | పేజీలు: 08


"కోదాడ నూతన బస్టాండ్ నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా,రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిలు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బస్ డిపో సమీపంలో ఐదున్నర ఎకరాల స్థలంలో రూ. 16.92 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రయాణికుల సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వాణిజ్య సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్సు ఏర్పాటు చేసేలా రూపుదిద్దుకోనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

# రోల్ మోడల్‌గా కోదాడ బస్టాండ్

**ఐదున్నర ఎకరాల స్థలంలో రూ 16.92 కోట్లతో నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి**

**రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**





**కోదాడ, అక్షిత ప్రతినిధి :** కోదాడ నూతన బస్టాండ్ నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా,రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిలు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బస్ డిపో సమీపంలో ఐదున్నర ఎకరాల స్థలంలో రూ. 16.92 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రయాణికుల సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వాణిజ్య సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్సు ఏర్పాటు చేసేలా రూపుదిద్దుకోనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి ..మిగతా 2లో

## సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండలంలోని యాద్గారుపల్లి గ్రామం, మిర్యాలగూడ పట్టణంలోని 38వ వార్డ్ వినోభా నగర్ బూత్‌లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ (సర్) కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ప్రతి బూత్‌లో నమోదవుతున్న దరఖాస్తులు, ఓటరు వివరాల సవరణ ప్రక్రియ, అర్హులైన ఓటర్ల నమోదు, అవసరమైన ధ్రువపత్రాల పరిశీలన, ప్రజలకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే సమగ్రంగా ఆరా తీశారు. పారదర్శకంగా ..మిగతా 2లో

### సాంకేతిక విద్యతో పాటు
## సురక్షితమైన రవాణా

**విద్యార్థులకు అత్యాధునిక రవాణా సౌకర్యం**



**రెండు నూతన బస్సులు, స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం సుల్తాన్‌పూర్‌లోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ ..మిగతా 2లో

## ప్రతి నిరుపేదకు ఇళ్ళు

**స్వంతింటి కలకు సాకారం**

**రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, గిరిజన సంక్షేమం, పేదల గృహ నిర్మాణం వంటి అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం ..మిగతా 2లో




### భూ రీ–సర్వేతో
## సమస్యలకు చెక్

**భూ భారతి అమలుకు రీ-సర్వే కీలకం**

**మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి**

**సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

2

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY


## సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**

నిబంధనలకు అనుగుణం గా నిర్ణీత గడువులోపు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం బూత్ లెవల్ అధికారుల (బిఎల్ఓల)తో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అర్హుడైన ఓటర్కు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు అవసర అవగాహన కల్పిస్తూ, ఎవరూ ఇబ్బందులు పడకుండా సేవలు అందించాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా అధికారులు, బిఎల్ఓలు, బిఎల్ఎలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ నర్రా శ్రీజారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ, కౌన్సిలర్ షేక్ అబ్దుల్లా, సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ అలీ, గాయం ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్లు కె.ఇంద్రకుమార్, దేశిడి శేఖర్ రెడ్డి, శేక్ అబ్దుల్లా, సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, బిఎల్ఓలు, బిఎల్ఎలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యతో పాటు సురక్షితమైన రవాణా



**మొదటి పేజీ తరువాయి...**

కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రెండు అత్యాధునిక బస్సులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి అక్కడి సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు సురక్షితమైన రవాణా సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కళాశాలకు రాకపోకలు సాగించేలా అవసరమైన చర్యలు చేపట్టామని చెప్పారు. జేఎన్‌టీయూ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండు నూతన బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ఈ బస్సుల ద్వారా విద్యార్థుల ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు సమయపాలన మెరుగుపడి, ప్రయాణ ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. డిజిటల్ విద్యకు ప్రాధాన్యం ఇస్తూ ఏర్పాటు చేసిన స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించడంతో పాటు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందని మంత్రి వివరించారు. ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యాసంస్థల్లో అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం దశలవారీగా కల్పిస్తోందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డా. కిషన్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ పాండు, కళాశాల ప్రిన్సిపల్ విశ్వనాథరాజు, అందోల్ ఆర్డీవో రమేష్‌బాబు, ప్రజాప్రతినిధులు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోల్ మోడల్‌గా కోదాడ బస్టాండ్

**మొదటి పేజీ తరువాయి...**

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధిలో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలు సైతం ఆర్టీసీని తమ సొంత సంస్థగా భావించి ఆదరించాలని, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కృషితో చిరస్థాయిలో గుర్తుండేలా నూతన బస్టాండ్ కు కృషి చేశారని అన్నారు. కోదాడ బస్ డిపో పరిధిలో 700 బస్సులు రోజుకు 30 వేల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల మంది ప్రయాణికులలో 30 లక్షల మంది రూ. 11,400 కోట్ల రూపాయలు మహిళలు ఉచితంగా ప్రయాణించారని తెలిపారు. అలాగే దేశంలోనే మొదటిసారిగా మహిళా సమాఖ్యలకు బస్సులు ఇచ్చి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నామన్నారు.

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు రవాణా శాఖను సమర్థవం తంగా నడిపిస్తూ ఆర్టీసీని లాభాల బాట పట్టిస్తున్నట్లు కొనియాడారు. రాష్ట్రంలోనే ఎక్కడా







ఇవ్వని నిధులను కోదాడ బస్టాండ్ కు ఇచ్చారని అన్నారు. మూడున్నర దశాబ్దాల కోదాడ నియోజకవర్గంలో తన అనుబంధం బలమైనదని వందల కోట్ల నిధులను వెచ్చించి నియోజకవర్గానికి తాగు సాగునీరు, వంద పడకల ఆసుపత్రి,జవహర్ నవోదయ స్కూల్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, కొన్ని వేల ఎకరాలు నీరు అందించడానికి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, తెలంగాణకు ముఖద్వారం అయిన కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొన సాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఇవ్వని నిధులను కోదాడ బస్టాండ్ కు ఇచ్చినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో కోదాడ బస్టాండ్ ను ఆధునిక ప్లాట్ ఫామ్ లతో ఎయిర్ పోర్ట్ ను తలపించేలా ఉంటుందని అన్ని వర్గాల ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు నిర్మాణం జరుగుతుందన్నారు.అనంతరం కోదాడ నుంచి వయా నరసింహుల గూడెం,మోతే ప్రయాణించే బస్సును వారు జెండా ఊపి ప్రారంభించి బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మాజీ ఎడమ కాలువ చైర్మన్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ తిరుపతమ్మ, మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహబూబ్ జానీ, ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు , కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేదకు ఇళ్ళు

**మొదటి పేజీ తరువాయి...**

కృషి చేస్తుందని రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా ఎస్.పి. నితికా పంత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆసిఫాబాద్ మండలం మానిక్‌గూడ, వాంకిడి మండలం కోమటిగూడ గ్రామాలలో 20 లక్షల రూపాయల చొప్పున నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించడం జరిగిందని, ఈ భవనాల ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామ పంచాయతీలు గ్రామాల అభివృద్ధికి కేంద్రబిందువులుగా మారాలని, ప్రజలకు అవసరమైన సేవలు పారదర్శకంగా అందించాలని అధికారులను ఆదేశించారు. కెరమెరి మండలం ధనోరా గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని ప్రారంభించడం జరిగిందని, మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ, స్వయం ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగి స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలతో పాటు సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కెరమెరి మండలం సుర్దాపూర్ గ్రామానికి చెందిన పోడు రైతులు తాతముత్తాతల కాలం నుంచి తాము సాగు చేసుకుంటున్న భూములను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, సాగు భూములలోకి వెళ్లకుండా పోలీసుల ద్వారా ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా స్పందిస్తూ 2005 సంవత్సరానికి ముందు నుంచి సాగు చేస్తున్న పాత పోడు భూముల విషయంలో రైతులను ఎట్టి పరిస్థితులలోనూ ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులకు సూచించారు. అదే సమయంలో కొత్తగా అటవీ భూములను ఆక్రమిస్తూ పోడు సాగు చేయకూడదని, పోడు భూములకు సంబంధించిన అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని చట్టాలకు సంబంధించినదని, గిరిజనేతర రైతుల సంబంధిత సమస్యలపై అధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, మహిళల సాధికారత, రైతుల సమస్యల పరిష్కారం వంటి అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు .

ఈ కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భూ రీ-సర్వేతో సమస్యలకు చెక్

**భూ భారతి అమలుకు రీ-సర్వే కీలకం**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలంటే భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మార్చి--2027 నాటికి మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా భూ రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డిఎస్. లోకేష్ కుమార్, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అదనపు కలెక్టర్ అరుణారెడ్డి, ఏడి ల్యాండ్ సర్వే గిరిధర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...., ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి వ్యవస్థను రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినప్పటికీ ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరుకోలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సంబంధిత సమస్యలను కూడా పరిష్కరించినప్పటికీ, అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా నాగర్‌కర్నూలు జిల్లాలో భూ భారతి అమలు, భూ రీ-సర్వే పురోగతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంత్రికి వివరించారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశించిన వ్యవధిలోనే అన్ని కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుమార్తెను అంగన్వాడి కేంద్రంలో చేర్పించిన ఎస్సై సుధాకర్

### ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజలు నమ్మకం ఉంచాలి

### ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకోవాలి



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి :** చిన్న చిన్న ప్రైవేట్ ఉద్యోగులే తమ పిల్లలను చిన్నప్పటి నుండే కిడ్డి స్కూల్ అని,కాన్వెంట్ స్కూల్ అని ప్రైవేట్ స్కూల్ లో చదివిస్తుంటే రేగొండ ఎస్సై సుధాకర్ మాత్రం తన మూడేళ్ల కూతురు హితాక్షిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి అందరికి ఆదర్శంగా నిలిచారు..

ప్రభుత్వ వ్యవస్థ లపై ప్రజలు నమ్మకం ఉంచాలని రేగొండ ఎస్సై డి. సుధాకర్ అన్నారు. తన మూడేళ్ల కూతురు హితాక్షిని మండల కేంద్రం



లోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించారు.ప్రయివేటు పాఠశాలలో కాకుండా తన కుమార్తెను ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు.తల్లిదండ్రులు ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలని ఎస్సై సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి 15 కుర్చీలను బహూకరించి చిన్నారుల చదువుకు మరింత అనుకూల వాతావరణం కల్పించారు.ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం కల్పించాలనే ఉద్దేశ్యంతో తమ కూతురిని అంగన్వాడీ కేంద్రంలో చేర్చినట్లు ఎస్సై తెలిపారు..

**ప్రభుత్వ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి**

విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులు గ్రహించి తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎస్సై కోరారు..విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎస్సై సతీమణి స్పందన, అంగన్వాడీ టీచర్ నామాల రజిత, మహిళా సంఘం అధ్యక్షురాలు సుమలత, హెల్పర్ శ్రీలత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కల్వకోలు సర్పంచ్‌గా బక్కని లక్ష్మమ్మ ఎన్నిక

### ఏం ఆర్ పి ఎస్ తరపున ఘన సన్మానం



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, కల్వకోలు గ్రామపంచాయతీకి జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన బక్కని లక్ష్మమ్మ ఘన విజయం సాధించారు.లక్ష్మమ్మ గత 20 ఏళ్లుగా పారిశుద్ధ్య కార్మికురాలిగా గ్రామానికి సేవలందించారు. ఏం ఆర్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా నాయకులు, మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ తల్లి కావడం విశేషం.లక్ష్మమ్మ గెలుపు సందర్భంగా ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహా మాదిగ, పి. శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఏం ఆర్ పి ఎస్ నాయకులు నివాసానికి వెళ్లి లక్ష్మమ్మ, రవిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ, 20 ఏళ్లుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమంలో పని చేసిన బక్కని రవి మాదిగ కృషికి ఇది గ్రామ ప్రజలు ఇచ్చిన గుర్తింపు అని అన్నారు. అన్ని రాజకీయ అడ్డంకులను అధిగమించి స్వతంత్రంగా గెలవడం ఏం ఆర్ పి ఎస్ ఉద్యమ ఫలితమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం బయట నిలబడే స్థాయి నుండి అదే కార్యాలయంలో నిర్ణయాలు తీసుకునే స్థాయికి తన తల్లిని తీసుకెళ్లడం ఒక చరిత్ర అని కొనియాడారు. లక్ష్మమ్మ నాయకత్వంలో కల్వకోలు గ్రామం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఏం ఆర్ పి ఎస్ నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మహిళా గర్భిణులకు అన్ని సౌకర్యాలు

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం మాతా శిశు ఆరోగ్య కేంద్రం రామాపురం గ్రామం, కొల్లాపూర్ నాగర్ కర్నూల్ జిల్లా, లో గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగపడే ఆస్పత్రి అన్ని విధాల అన్ని సౌకర్యాలతో కూడిన ఆస్పత్రి .ఆస్పత్రిలో ప్రతినిత్యం డెలివరీసు జరుగుతుంటాయి. డాక్టర్లు మరియు ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది అందరూ డ్యూటీ విషయంలో ఎంతో చక్కగా పనిచేస్తూ ముందుకు వస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే మహిళ గర్భిణీ స్త్రీలకు అండగా ఉండి ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ డెలివరీస్ చేయడం జరుగుతుంది. కొల్లాపూర్




చుట్టుప్రక్కల ప్రజలు మాతా శిశు ఆరోగ్య కేంద్రం వినియోగించుకోవాలని డాక్టర్లు తెలియజేస్తున్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం కు వచ్చే ప్రతి ఒక్కరికి ప్రతిరోజు పైన ఉన్న వాటిని అందించడం జరుగుతుందని మెడికల్ సూపరింటిండెంట్ ఏరియా ఆసుపత్రి - కొల్లాపూర్ తెలిపారు.

ఈ ఆస్పత్రిలో డాక్టర్లు మరియు, ఆస్పత్రి సూపర్డెంట్, పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేస్తూ ఉంటారు. చుట్టుప్రక్కల గ్రామాల మహిళలు

ఇట్టి ఆసుపత్రి సేవలు వినియోగించు కోవాలని డాక్టర్లు తెలియజేశారు.

# అప్పాయిపల్లిలో మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ



**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన చిర్ల చిన్న నిరంజన్ ఇటీవల మృతి చెందగా, శనివారం వారి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ రవీందర్ గారి "మనం మన బాధ్యత" ఆధ్వర్యంలో మృతుడు కుటుంబానికి 5,000 రూపాయల నగదు మరియు 25 కేజీల బియ్యాన్ని 2వ వార్డు ఇంచార్జ్ కడియాకారి శివాజీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా ఈ ఆర్థిక సాయాన్ని అందించామని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో నరేష్ (9వ వార్డు )యాదగిరి సలేశ్వరం(బీజేపీ లింగాల మాజీ మండల అధ్యక్షులు) 3 వార్డు లక్ష్మీసురేష్ శేఖర్ పెబ్బేటి, అరిగే పర్వతాలు బాలస్వామి శ్రీనివాసులు పి రాజు సీతారాం ప్రసాద్ తదితరులు. పాలుగొన్నారు..

# నాణ్యత లేని ప్రహరీ గోడ నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### విద్యార్థుల సమగ్ర కిట్, అల్పాహార పథకాన్ని వెంటనే అమలు చేయాలి



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** చెల్పూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతలేని ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్ డిమాండ్ చేశారు..

బడిబాట కార్యక్రమంలో భాగంగా ఘన్పూర్ మండలం చెల్పూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు సందర్శించారు..ఈ సందర్భంగా జిల్లా నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్ మాట్లాడుతూ, సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పాఠశాల ప్రహరీ గోడ నాణ్యతలేని విధంగా నిర్మిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు వెలువడినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తామని ప్రకటించిన విద్యార్థుల సమగ్ర కిట్ ఇప్పటివరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఏ ప్రభుత్వ పాఠశాలకు అందలేదని తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తామని ప్రకటించిన ఉదయం అల్పాహార పథకం కూడా జిల్లాలో ఇంకా ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు.జిల్లాకు మంత్రి,ఎమ్మెల్యే ఉన్నప్పటికీ విద్యార్థులకు ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలులోకి రాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు.జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి విద్యార్థుల సమగ్ర కిట్ పంపిణీ, అల్పాహార పథకం అమలును ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే నాణ్యతలేని ప్రహరీ గోడ నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన కాంట్రాక్టర్‌తో పాటు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు భూక్య హరీష్, చెన్నూరి వెంకటరమణ, కళ్ళపెల్లి ప్రేమ్దేవ్, కొమ్ము హరీష్, రాజేష్, నరేష్, సందీప్ ,వరుణ్, వినయ్, రాజకుమార్,తదితరులు పాల్గొన్నారు..

# వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హననమే సీఎం రేవంత్ ఎజెండా

### మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** వ్యక్తిగత దూషణలు వ్యక్తిత్వ హననమే సీఎం రేవంత్ ఎజెండా అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. మొన్న ఖమ్మం మమత ఆస్పత్రి నివాసం ఆవరణలో మీడియా సమావేశంలో పువ్వాడ అజయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారు.విషయ పరిజ్ఞానం లేక ముఖ్యమంత్రి స్థాయి మరిచి కన్ను లేదని పన్ను లేదని దిగజారి మాట్లాడుతున్నారని అన్నారు.రోడ్డు ప్రమాదంలో జరిగిన దుర్ఘటన ఘటనలో నేను నా కన్ను కోల్పోయాను.

గతంలోనూ సీఎం రేవంత్ ఇలాగే కించపరిచారు. హామీలను నెరవేర్చేందుకు మీకు ఏ అంగ వైకల్యం అడ్డు వచ్చింది.నాకు ఉన్న ఒక్క కన్ను తోనే ఎంత గొప్పగా పని చేశానో ఎంత అభివృద్ధి చేశానో ప్రజలకు తెలుసు.

మంత్రిగా నేను ఒక్క కంటితో చేసిన పని ఇప్పుడు ఉన్న ముగ్గురు మంత్రులు 6 కళ్లతో ఏం చేశారు.నా మీద సీఎం మంత్రులకు ఉన్న కక్ష తీర్చుకుంటారు.సీతా రామ ప్రాజెక్టు కోసం కృషి చేశాను.వ్యక్తిగత విమర్శలతో తాత్కాలికంగా సంతృప్తి పడతారు కానీ ఎల్లకాలం ఉండదు.ఇచ్చిన హామీలు అమలు చేయక డొంకతిరుగుడు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు.రైతు భరోసా ను మూడు సీజన్లు ఎగవేశారు దాంతో పాటు 420 హామీల్లో ఏదీ సరిగ్గా అమలు చేయలేదు.మీరు విమర్శించిన నా ఒంటి కన్నుతో గోదావరి వరదలను పకడ్బందీగా సమీక్షించా.ఎల్ నినో ప్రభావం ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని

కాళేశ్వరంలో నీరు పారుతుందని వాస్తవం. నీరు వదలకుండా రైతులను నిండా ముంచు తున్నారు.కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకి శ్రీకారం చుడితే నేనే తెచ్చానని మంత్రి తుమ్మల చెప్పుకుంటున్నారు.

సీతారామ ప్రాజెక్టు కోసం 9 వేల కోట్లు ఖర్చు చేశాం మీరు ఖర్చు చేసింది పెద్దగా ఏం లేదు.మీరు నెత్తిన చల్లుకున్న నీళ్లు కేసీఆర్ చేసిన సీతారామ ప్రాజెక్టు కృషి వల్లనే వచ్చాయని అన్నారు.

గోదావరిని కృష్ణా నదిలో కలపాలని ఏ నాయకుడు కృషి చేయలేదు.కేసీఆర్ ఒక్కరే దానికి శ్రీకారం చుట్టారు.నీళ్లు దిగువకు పోతుంటే ఏపీ లో పట్టిసీమ ద్వారా చంద్రబాబు నీళ్లు ఎత్తి పోసుకుంటున్నారు.

రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రయోజనాల పట్ల కనీస చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్జెసి కృష్ణ కర్నాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పునూర్ గ్రామంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామం లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొప్పునూర్ గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడింది. కొల్లాపూర్ నియోజకవర్గ బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మునిస్వామి తన సొంత గ్రామంలోనీ 4వ మరియు 5వ వార్డులో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఫారాలు సక్రమంగా నింపడంలో పార్టీ నాయకులు ప్రజలకు ప్రత్యక్షంగా సహాయం చేసి, అవసరమైన సూచనలు అందించారు.ప్రజలకు సేవ చేయడం బీఎస్పీ లక్ష్యమని, ఇటువంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, ఉపాధ్యక్షుడు పోతుగంటి బాలకృష్ణుడు, కోశాధికారి ప్రశాంత్తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొని హెల్ప్ డెస్క్ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ బద్దుల రమేష్‌పై ఎస్సై దాడి.. ఖండించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం బోగారం గ్రామంలో చేనేత మిశ్రమ సహకార సంఘం ఎన్నికల ఫలితాల ప్రకటన సందర్భంగా చోటుచేసుకున్న ఘటనపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల రమేష్ యాదవ్‌పై రామన్నపేట ఎస్సై సతీష్ విచక్షణారహితంగా లాఠీచార్జి చేయడం ఖండనీయమని అన్నారు. ఎన్నికల ఫలితాలను తెలుసుకునేందుకు సంఘం ఆవరణలో ఉన్న ప్రజలపై ఎస్సై అతిగా వ్యవహరిస్తూ లాఠీలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు.ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులపై అమానుషంగా దాడి చేయడం సిగ్గుచేటని పేర్కొన్న ఆయన, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటే బీఆర్ఎస్ పార్టీ సహించబోదని హెచ్చరించారు.ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఎస్సై సతీష్‌పై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడితే పార్టీ తరఫున తీవ్రంగా ప్రతిఘటిస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్, బోగారం గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్, ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్, పల్లివాడ గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్, మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సీనియర్ నాయకులు బొక్క మాధవరెడ్డి, బత్తుల వెంకటేష్ గౌడ్, యాసిన్ ఆమీర్, ఎస్కే చాంద్ పాషా, దోమల సతీష్ యాదవ్, జడ సంతోష్ కుమార్, కునూరు ముత్తయ్య, అంతటి మల్లేశం గౌడ్, బొడ్డుపల్లి రాజు, మందడి విద్యాసాగర్ రెడ్డి, పూన్న వెంకటేశం, చొప్పరి నరసింహ, బాసాని రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన తహశీల్దార్ కే. శ్రీనివాస్





**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ కురుమూర్తితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.... మండల ప్రజలకు మరియు రాజకీయ నాయకులకు ముఖ్య గమనిక, ఎస్ ఐ ఆర్ కార్యక్రామంలో భాగంగా మీకు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారంలను మీరే నింపి తిరిగి బీఎల్ఓ ఇవ్వాలి, ఎవరైతే ఎన్యుమరేషన్ పత్రం ఇస్తారో వారి పేరు మాత్రమే ముసాయిదా ఓటర్ జాబితాలో ఉంటుంది. ఆ తరువాత ఓటు హక్కు పొందాలంటే సంబంధిత అధికారులకు అప్పీల్ చేయాలి.

కనుక, ఎన్యూమరేషన్ పత్రం నింపి బీఎల్ఓ కి ఇచ్చే బాధ్యత ఓటర్ కి మాత్రమే ఉంటుంది, ఇట్టి విషయములో బీఎల్ఓ లు ఎలా రాయాలో మీకు తెలియచేస్తారు. మీ యొక్క గ్రామ జీపీఓ , పంచాయత్ సెక్రటరీ కూడా మీకు అర్థమయ్యే విధంగా వివరిస్తారు.

కావున, నిర్లక్ష్యం వహించకుండా ఎన్యుమరేషన్ పత్రాలు నింపి మీ పోలింగ్ స్టేషన్ బీఎల్ఓ కి సకాలంలో అందించి ఓటు హక్కు పొందగలరు.గ్రామ ప్రజలు ఓటరు ఫారాలను ఎలాంటి తప్పులు లేకుండా నింపి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. పెద్దమారూర్ రైతు వేదిక దగ్గర వద్ద బీఎల్ఓలు గ్రామ ప్రజలు యువకులు ఎస్ఐఆర్ ఓటరు ఫారాలు నింపడంలో గ్రామ ప్రజలు సహకారం అందించాలని కోరారు. అలాగే ఓటరు ఫారాలను ఎలాంటి తప్పులు లేకుండా నింపించి, వాటిని సంబంధిత బూత్ లెవల్ అధికారులకు బీల్ఓల కు అందజేయాలని తహశీల్దార్ తెలిపారు. వారి వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా వాసరి యాదమల్లు



**నంగునూరు,అక్షిత ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శిగా సీనియర్ బీజేపీ నాయకుడు, నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన వాసరి యాదమల్లు నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, బీజేపీ రాష్ట్ర ఇంఛార్జి అభయ్ పాటిల్, బీజేపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చంద్రశేఖర్, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావులు ఇటీవల బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, జిల్లాలోని ఇతర ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో సిద్ధిపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీజేపీ బలోపేతానికి పలు సూచనలు చేశారు. వారి సూచనలు, ఈ కార్యవర్గంలో నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వాసరి యాదమల్లు జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు.

**బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా నాని వాసరి యాదమల్లు,**

తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని బీజేపీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శిగా నియమితులైన వాసరి యాదమల్లు చెప్పారు.తనను జిల్లా కార్యదర్శిగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావు, జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర ఇంఛార్జి అభయ్ పాటిల్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చంద్రశేఖర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొప్పదండి విద్యాసాగర్, ఇందుకు సహకరించిన జిల్లా, మండల బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## నాయినిపల్లి మైసమ్మ దేవస్థానానికి వచ్చే భక్తులకు

# అన్ని వసతులు కల్పించాలి

**ప్రతి ఆదివారం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలి**

**ఆలయ అభివృద్ధిపై గ్రామసభ నిర్వహించి తీర్మానాలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**





**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలంలోని నాయినిపల్లి మైసమ్మ దేవస్థానానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి ప్రతి ఆదివారం వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని దశలవారీగా పరిష్కరించాలని, భక్తులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ సూచించారు.

శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ నాయినిపల్లి మైసమ్మ దేవస్థానాన్ని సందర్శించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్, ఆలయ ఈవో, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, ఎక్సైజ్, గ్రామపంచాయతీ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య, ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు గ్రామస్తుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం వివిధ జిల్లాల నుండి వేలాది మంది భక్తులు నాయినిపల్లి మైసమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్నందున వారి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని, తగిన సంఖ్యలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సౌకర్యం, విశ్రాంతి కోసం షెడ్లు, అవసరమైన చోట్ల విద్యుత్ వెలుగులు కల్పించాలని ఆదేశించారు.

ఆలయ అభివృద్ధి, ఆలయ భూముల పరిరక్షణ, పరిసర ప్రాంతాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన శాశ్వత సౌకర్యాల కల్పన వంటి అంశాలపై వచ్చే సోమవారం చిన్న కార్పాముల గ్రామంలో గ్రామసభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామసభలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, అధికారులు పాల్గొని ఆలయానికి సంబంధించిన సమస్యలపై సమగ్రంగా చర్చించి తీర్మానాలు చేయాలని, ఆ తీర్మానాల ఆధారంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని సూచించారు.

దేవదాయ శాఖ నుంచి ఆలయ అభివృద్ధికి కావలసిన అనుమతులను తీసుకోవాలని ఈవోను కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి ఆదివారం భక్తులు నిర్వహించే అన్నదానాలు, విందు కార్యక్రమాలు క్రమబద్ధంగా జరిగేలా ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని, ఇక్కడి ఆచారం ప్రకారం ఆలయ ప్రాంగణంలో భక్తులు మద్యం విందు కార్యక్రమాలు నిర్వహించే వాటికి ఆలయ ఈవో ద్వారానే ఆలయ ప్రాంగణం రెండు నిర్వహించే మొత్తం విందు కార్యక్రమాలకు ప్రతి ఆదివారం ఒకే ఫీజు చెల్లించి, ఎక్సైజ్ శాఖ నుంచి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈవోను ఆదేశించారు. దీనివల్ల కార్యక్రమాల నిర్వహణలో పారదర్శకత పెరగడంతో పాటు ఆలయ పరిపాలన కూడా సక్రమంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

భక్తులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పెద్ద కారుపాముల గ్రామంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఈనెల 24వ తేదీ లోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బిఎల్వోలు విధిగా ప్రతి ఓటర్ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటర్ను ఓటర్ జాబితాలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి వి. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్, పెద్దకొత్తపల్లి తాహసిల్దార్ శ్రీనివాసులు, ఆలయ చైర్మన్ శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి (ఈవో), వివిధ శాఖల అధికారులు, ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి భద్రాద్రి జిల్లా

# అధ్యక్షుడిగా జెట్టి రామకృష్ణ యాదవ్

**నియామక పత్రం అందజేసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



**భద్రాచలం, అక్షిత న్యూస్:** జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా జెట్టి రామకృష్ణ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ సంయుక్తంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ యాదవుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. నియామక పత్రాన్ని అందుకున్న అనంతరం జెట్టి రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో యాదవ సమాజాన్ని మరింత సంఘటితం చేసి, సామాజిక, విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. యాదవుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విద్యా ప్రోత్సాహం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘాన్ని బలోపేతం చేస్తూ ప్రతి మండలంలో యాదవ యువతను సంఘటితం చేసి సమాజ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన యాదవ కుటుంబానికి చేరేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని చెప్పారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. జెట్టి రామకృష్ణ యాదవ్ నియామకాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యాదవ సంఘాల నాయకులు, వివిధ మండలాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో యాదవ హక్కుల పరిరక్షణకు, సంఘ బలోపేతానికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుంకుడు పాములలో కరెంట్ షాక్‌తో మృతి చెందిన వెంకన్నకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాళి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన గొలుసుల వెంకన్న కరెంట్ షాక్‌కు గురై మృతి చెందడం విషాదకరమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం కుంకుడు పాముల గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, వెంకన్న భౌతిక దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇస్తూ వారికి మనోధైర్యాన్ని చేకూర్చారు.

## పేరుకు మాత్రమే నీళ్ల ట్యాంకు విద్యార్థులకు తప్పని తిప్పలు...





**ఇటిక్యాల అక్షితన్యూస్:** ఇటిక్యాల మండలం బుడ్డారెడ్డిపల్లి గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలకు మన ఊరి మనబడి కార్యక్రమంలో నీళ్ల ట్యాంకు మంజూరు అయింది. పనులు కూడా పూర్తి కావడం జరిగింది. ప్రస్తుతం అక్కడ విద్యార్థిని విద్యార్థులకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడ తాగునీటి అవసరాల కోసం కనీస వసతులైన కుళాయిలు ఏర్పాటు చేయలేదు.

అలాగే సాతర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 54 మంది విద్యార్థినిలు 37 మంది పాఠశాలలోవిద్యను అభ్యసించుచున్నారు.

ఈ పాఠశాలలో రెగ్యులర్ టీచర్లు ముగ్గురు కాగా, డిప్యూటేషన్ పై నలుగురు టీచర్లు పనిచేస్తున్నారు. హిందీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నదనీ ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ మీడియాకు తెలియజేశారు. అలాగే మిగతా సబ్జెక్టుల వారు డిప్యుటేషన్ పై వివిధ గ్రామాల నుండి వచ్చి వారంలో రెండు రోజులు హిందీ సబ్జెక్టును బోధించడం జరుగుతుందనీ ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు నీటి బిందెలతో విద్యార్థులకు భోజనం అనంతరం గ్లాస్ లు, బాటిల్లతో నీళ్లు పోయడం జరుగుతుందని కనుక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు చొరవ తీసుకొని విద్యార్థుల సమస్యను పరిష్కరించవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

దీనికంతటికీ కారణం ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణమని విద్యార్థులతల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు.

## షాప్‌ల ముందు ఎటువంటి నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయకూడదు

### ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదు

### కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న



**కాజీపేట,అక్షిత ప్రతినిధి:** షాప్ యజమానులు షాపుల ముందు ఎటువంటి నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయకూడదని షాప్ యజమానులను ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. శనివారం నాడు ట్రాఫిక్ పోలీసులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించరు.వరంగల్, హనుమకొండ పట్టణ ప్రజలకు, చిరు వ్యాపారస్తులకు షాప్ ల ముందు యజమానులు తమ యొక్క షాపు పేరు ఉండే బోర్డు లను రోడ్డు పై ఉంచరాదని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఇటువంటి నేమ్ బోర్డులు రోడ్డుపై ఉంచి, ట్రాఫిక్ నకు,వాహన పార్కింగ్ నకు అంతరాయం కలిగించినచో ఇకపై ఇట్టి చర్యలు ఉపేక్షించబడవు అని స్పష్టం చేశారు.కావున వ్యాపారస్తులు తమ నేమ్ బోర్డు లను రోడ్డు పై లేకుండా చూసుకోగలరని, లేని యెడల వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకొనబడునని కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు .

## అన్ని గ్రామాల సర్పంచులు నాయకులతో ఎస్ఐఆర్ ప్రక్రియను 100% పూర్తి చేయాలి

### కల్వకుర్తి ఎమ్మార్వో ఇబ్రహీం



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద కల్వకుర్తి ఎమ్మార్వో ఇబ్రహీం మరియు ఆర్ఐ (గిర్దవార్) అబ్దుల్ రావుఫ్ తో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్వో ఇబ్రహీం మాట్లాడుతూ దయచేసి అన్ని పార్టీల సర్పంచులకు నాయకులకు మీ మీ గ్రామాలలో మీ మీ పార్టీల బిఎల్ఎ లతో ఎస్ఐఆర్ ఫారాలు కలెక్ట్ చేపించి జిపిఓలకు బిఎల్వో లకు అందజేయ గలరు. ఇట్టి విషయముపై గ్రామంలో యాక్టివ్ గా ఉన్న యువకుల మరియు గ్రామ స్థాయి నాయకుల సహకారం తీసుకోగలరు ప్రజలకు ఫారం ఇవ్వకుంటే ఓటు పోతుందని,టామ్,టామ్,వేయించి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు శనివారం,ఆదివారం సెలవు దినాలైన మా సిబ్బంది అందరూ గ్రామాల్లోనే ఉంటారు,కావున శని ఆదివారాలు 2 రోజులు సహకరించి 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి అయ్యేటట్లు సహకరించ గలరని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో బిఎల్వోలు సింగపాకుల ఉష అశోక్ ,రాచమల్ల అలివేలు,దారమోని గణేష్ , వేణుగోపాల్,రవి నాయక్,శ్రీకాంత్ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్నారు

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బోయిన వేణు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో గ్రామంలో నూతనంగా 10 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్లు నిర్మాణనికి గ్రామ సర్పంచ్ బోయిన వేణు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

## దివ్యాంగురాలి ఆవేదనను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్

### మూడు చక్రాల వాహనం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ

### సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్ , జిల్లా ఎస్పీ ఆరా



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు దేవమ్మ వినతిని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఎంతో శ్రద్ధగా ఆలకించి, ఆమె సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం అక్కడి ప్రజలను ఆకట్టుకుంది.

శనివారం నాయినిపల్లి మైసమ్మ దేవస్థానాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి సందర్శించిన జిల్లా కలెక్టర్, ఆలయ పరిసరాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా దేవమ్మ తన దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా



కలెక్టర్‌కు వివరించారు. ఎక్కడికన్నా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని, ఒక మూడు చక్రాల మోటారు వాహనం లభిస్తే తన జీవితం ఎంతో సులభమవుతుందని ఆమె జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

దేవమ్మ మాటలను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమె వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆమెకు మూడు చక్రాల వాహనం మంజూరయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని దేవమ్మకు స్వయంగా హామీ ఇచ్చారు. అంతటితో ఆగకుండా, దేవమ్మకు దివ్యాంగుల పింఛన్ సక్రమంగా అందుతోందా? ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా? అనే అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆమెను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి జాప్యం లేకుండా చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించడం ప్రజాపాలనలో ముఖ్యమైన అంశమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు . ప్రజలకు అవసరమైన సేవలు, సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా జిల్లా యంత్రాంగం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ దేవమ్మ సమస్యను మానవీయ కోణంలో పరిశీలించి వెంటనే స్పందించిన తీరు అక్కడున్న ప్రజల ప్రశంసలతో ముంచెత్తారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### వర్షాకాలంలో డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈ నెల 13న నిర్వహించ నున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు శనివారం ఖమ్మం పట్టణంలోని కొత్తూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ జనాభా నియంత్రణ తల్లి-శిశు ఆరోగ్యం సమతుల్య కుటుంబ వ్యవస్థ బాలికల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అర్హులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండాజోల్ మాత్రలు తీసుకోవాలని దీనివల్ల నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత పోషకాహార లోపం ఎదుగుదలలో ఆటంకాలు వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు. వర్షాకాలం ప్రారంభమైనందున దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని నీటి నిల్వ పాత్రలను తరచూ శుభ్రపరచాలని కొబ్బరి చిప్పలు పాత టైర్లు ప్లాస్టిక్ డబ్బాలు కూలర్లలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్వీయ వైద్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించి ఆహార పదార్థాల నాణ్యత పరిశుభ్రత తాగునీటి సదుపాయాలు వంట పాత్రల శుభ్రత ఆహార నిల్వ విధానాలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన పోషకాహారం అందించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా హెచ్‌పీవీ టీకా యొక్క ప్రాముఖ్యతను వివరించిన డాక్టర్ డి. రామారావు అర్హులైన బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా తీసుకోవాలని ఈ టీకా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తమ కుమార్తెలకు టీకా వేయించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం చేతులను సబ్బుతో తరచుగా కడుక్కోవడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరుచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి పి హెచ్ సి ఎం వి పాలెం నుంచి హెచ్ఈఓ బద్రు ఆశాలు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## ఈ నెల 24లోగా ఓటర్ల వివరాల నమోదు

# ప్రక్రియను పూర్తి చేయాలి

**అర్హుల ఓటు తొలగిపోకూడదు, అనర్హుల ఓటు జాబితాలో ఉండకూడదు,**

**ఒక వ్యక్తి ఒక ఓటు మాత్రమే కలిగి ఉండాలి**

**అచ్చంపేట లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని 2వ వార్డు సాయినగర్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శనివారం పరిశీలించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన, డిజిటలైజేషన్, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా రామ్‌సింగ్ అనే ఓటరు వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.

అనంతరం ఇంటింటికీ పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలు, ప్రజల నుంచి తిరిగి స్వీకరించిన దరఖాస్తులు, వాటి ఆన్‌లైన్ నమోదు, పెండింగ్‌లో ఉన్న ఫారాలు, నమోదు పురోగతి వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....

, ప్రతిబిఎల్ ప్రతిరోజు 60 మంది ఓటర్ల వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ నెల 24వ తేదీలోగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని రెవెన్యూ, ఎన్నికల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి అర్హుడైన పౌరుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని, ఎవ్వరూ ఈ ప్రక్రియకు ఏ ఒక్క అర్హులైన ఓటర్ దూరం కాకుండా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

అనర్హులైన ఓట్ల తొలగింపు ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుని చర్చించిన అనంతరమే తుది నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

అర్హులైన ఒక్క ఓటు కూడా పొరపాటున తొలగిపోకుండా, అదే సమయంలో అనర్హులైన ఓట్లు జాబితాలో కొనసాగకుండా అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు.

ఓటర్ల జాబితా విశ్వసనీయతను కాపాడే బాధ్యత ప్రతి అధికారిపై ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

జిల్లాలోని వేర్వేరు నియోజకవర్గాల్లో లేదా ఇతర జిల్లాల్లో ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓటర్లు నమోదు కావడం చట్టవిరుద్ధమని జిల్లా ఎన్నికల అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ హెచ్చరించారు. భారత ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకొచ్చిన డెమోగ్రాఫికల్లీ సిమిలర్ ఎంట్రీస్ (ఋజు) సాఫ్ట్‌వేర్ ద్వారా డూప్లికేట్ ఓట్లను సులభంగా గుర్తించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ సాంకేతిక వ్యవస్థతో ఒకే వ్యక్తి పేరుతో వివిధ ప్రాంతాల్లో నమోదైన ఓట్లను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఎవరైనా ఉద్దేశపూర్వకంగా రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఏడాది వరకు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. అలాంటి కేసులు గుర్తించిన వెంటనే సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడమే భారత ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు.

చిరునామా మార్పు, పేరు, వయస్సు, కుటుంబ వివరాల్లో మార్పులు ఉన్నవారు కూడా సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశను కచ్చితంగా అమలు చేస్తూ ప్రజలకు విశ్వసనీయమైన ఓటర్ల జాబితాను అందించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, అచ్చంపేట తాహసిల్దార్ సైదులు, బి ఎల్ ఓ తిరుపతమ్మ, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## రామోజీపేటలో మాజీ ఎంపీ

# వి హనుమంతరావు మౌన దీక్ష

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** అయోధ్య విరాళాల అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విహెచ్ రాజన్న సిరిసిల్ల జిల్లా లో మౌన దీక్ష చేశారు . ఇల్లంతకుంట మండలం రామోజీపేటలో విహెచ్, ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ నిరసన దీక్ష ద్వారా నిరసన తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రామోజీ పేట లో అయోధ్య రామమందిర విరాళాల సేకరణలో భారీగా అవక తవకలు జరిగాయంటూ కాంగ్రెస్ నాయకులు మౌన దీక్ష చేపట్టారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మౌనం దీక్ష నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై తమ మద్దతు తెలిపారు. విరాళాల దుర్వినియోగంపై ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, నిజాలను ప్రజల ముందు ఉంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మాట్లాడుతూ.. అయోధ్య రామ మందిరం పేరుతో దేశవ్యాప్తంగా సేకరించిన విరాళాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించారు. బీజేపీ నాయకులు రాముడిని అడ్డం పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందడానికే చూస్తున్నారని, అధికారంలోకి రావడమే లక్ష్యంగా భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. భగవంతుడి పేరిట జరుగుతున్న ఈ వ్యవహారం ఎంత మాత్రం సరికాదన్నారు. రాముడు ఒక్కరి సొత్తు కాదని, ఆయన అందరివాడని ఆది శ్రీనివాస్ స్పష్టం చేసినారు. నిధుల సేకరణలో జరిగిన అవకతవకలు మొత్తం హిందూ సమాజానికి జరిగిన అవమానంగా భావించి, సీనియర్ నాయకులు వి.హనుమంతరావు తాను ఆరాధించే రామోజీపేట క్షేత్రంలో మౌన దీక్షకు దిగారని తెలిపారు. ఈ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు.

## సిరిసిల్లలో ఘనంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేంద్ర సహాయ హోం శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహిం చాయి. ముందుగా బిజెపి సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని రోగుల కు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ను నిర్వహించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఆర్యవైశ్య భవన్ ముందు భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం మహా అన్నదానం ను నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి మాట్లాడుతూ పేద, బలహీనవర్గాల ప్రతినిధిగా రానున్న రోజుల్లో రాజకీయాల కేంద్ర బిందువుగా బండి సంజయ్ మారాలని, తమలాంటి బలహీనవర్గాలకు చెందిన నాయకులకు మార్గ దర్శకులుగా నిలబడాలని కోరు తున్నామన్నారు.

## ప్రాణం మింగిన రాంపూర్ ఎక్స్ రోడ్...



**నంగునూరు, అక్షిత ప్రతినిధి :** మొన్నరాత్రి శుక్రవారం నాడు అందాద రాత్రి 8 గంటల సమయంలో నంగునూరు లో నివాసం ఉంటున్న బీమ పవర్ తండ్రీ అర్జున్ పవర్, వయసు 38 సంవత్సరాలు,తన కొడుకు అరవింద్ పవార్ తో జిల్లెల్ల గ్రామంలో వివాహనికి హాజరు అయి తిరిగి రాత్రి 8 గంటలకు రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ప్రమాదవశత్తు బద్దిపడగ గ్రామం వైపు నుండి ఒక స్కూటీ నర్మెట సాయి తండ్రీ బాబు అనే వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి తండ్రి, కొడుకులకు టక్కరి ఇవ్వగా వారు రోడ్డు మీద పడినారు, వెశీటనే బద్దిపడగా వైపు నుండి ఒక కారు టీ జి 36 బి7517దాని డ్రైవర్ దాసు సంతోష్ కుమార్ హైదరాబాదు చెందిన వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి బీమా పవర్ ని టక్కరి ఇవ్వగా కొద్ధి దూరం ఈడ్చుకొని పోయినది, అతనికి కాళ్ళకి చేతులకి మొహానికి తీవ్రమైన రక్త గాయాలయి అక్కడికక్కడే మరణించడానీ అతని భార్య మీనా పవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రాజగోపాల్ ఎస్సై తెలిపారు.

## వైభవంగా యాదగిరిగుట్ట ట్రస్ట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 11:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన ట్రస్ట్ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో ట్రస్ట్ కమిటీ ఆలయ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని, ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు, పారదర్శకమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆలయ మహిమాన్వితాన్ని మరింత పెంపొందిస్తూ, భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ట్రస్ట్ కమిటీ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. అనంతరం యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన తన మిత్రుడు మల్లయ్యను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన నూతన బాధ్యతల్లో విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్ ,అక్షిత ప్రతినిధి:** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ (ఆన్‌లైన్) ప్రక్రియను ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం కొత్తకోట, మదనాపురం, అడ్డాకల్, మూసాపేట్ మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు.





కొత్తకోట, మదనాపురం మండలాలలోనీ గోవిందహళ్లి, దంతనూరు గ్రామాలు, అడ్డాకల్ మండలంలోని కందూరు గ్రామం, మూసాపేట్ మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో కొన సాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ నమోదు ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.

ఇప్పటివరకు స్వీకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను గడువులోపు తప్పనిసరిగా ఆన్‌లైన్లో అప్లోడ్ చేసి డిజిటైజేషన్ ప్రక్రియను ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు.

అలాగే, ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే తమ సంబంధిత బి.ఎల్.ఓ లని సంప్రదించి ఫారాలను సమర్పించాలని ఆయన కోరారు. ఫారాలు సమర్పించని వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉన్నందున , అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని బి.ఎల్.ఓ లకు సమర్పించాలని సూచించారు.

తనిఖీలో భాగంగా ఆయా మండలాల తహసీల్దార్లు, బిఎల్ఓ సూపర్వైజర్లు, బిఎల్ఓలు, గ్రామ సర్పంచులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దుబాకుల శ్రీనివాస్

### ఖమ్మం జిల్లా శాఖ హర్షం




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం జిల్లాకు చెందిన దుబాకుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాదు లోని సుల్తాన్ బజార్లో జరిగిన రాష్ట్ర కార్యాలయంలో పూర్వ ప్రధాన కార్యదర్శి లింగన్న రాజీనామా వలన వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరి వేణు ఖమ్మం లో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జేఏసీకి ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే హెల్త్ కార్డులు ఇవ్వాలని అదే విధంగా పేరివిజన్ కమిటీ ప్రయోజనాలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని రాష్ట్రంలోని 33 జిల్లాలలోని పెన్షనర్ల సమస్యల పట్ల చిత్తశుద్ధిగా పనిచేసి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాదినేని పూర్ణచందర్రావు ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ జిల్లా కార్యదర్శి టి జనార్దన్ ఖాజా మైనుద్దీన్ నగర శాఖ నాయకులు సత్యనారాయణ వెంకటేశ్వర్లు రమణ యాదవ్ ఆంజనేయులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ప-స్థాయి వంతెన నిర్మాణానికి భూమిపూజ



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** నంగునూర్ మండల కేంద్రంలోని కానుగు వాగుపై అల్ప-స్థాయి వంతెన నిర్మాణ పనులకు శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి డా. వివేక్ వెంకటస్వామి చొరవతో, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో వంతెనకు రూ.55 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ వంతెనతో ఘనపూర్, నంగునూర్, మధిర, రాంనగర్ గ్రామాల ప్రజలకు, పరిసర రైతులకు,మరియు,రామాలయం, పెద్దమ్మ దేవాలయానికి వెళ్లే భక్తులకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.ఘత పాలనలో కళగా మిగిలిన వంతెనకు 55 లక్షలు రూపాయలు మంజూరు చేయించిన ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి కి నిధులు మంజూరు కోసం ప్రత్యేకంగా కృషి చేసిన హనుమంతరావు కి మా గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు రాగుల కృష్ణ, చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, దాసరి కిషన్,బొల్లు సంజీవ్, రాగుల కనకయ్య, తుపాకుల శ్రీనివాస్,పాల్గొన్నారు.

## గుదిగొండ సీతమ్మ కి నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు మదర్ థెరిస్సా కాలనీ కి చెందిన గుదిగొండ సీతమ్మ అనారోగ్య కారణంగా హైదరాబాద్ లోని కామినేని హాస్పిటల్ నందు మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని వారి స్వగృహం అయిన మదర్ థెరిస్సా కాలనీ కి తీసుకు రాగ స్థానికుల ధ్వారా విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి సీతమ్మ పార్థివ దేహానికి పూలు వేసి ఘన నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం గా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## సంజయ్‌నగర్ కాలనీలో కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమం 29 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు స్వాధీనం

### డీఎస్పీ వెంకటేశ్వర్లు



**మహబూబ్‌నగర్, అక్షిత న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంజయ్‌నగర్ కాలనీలో కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ స్థానిక యువతతో ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకుని, పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి కాలనీ, ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను త్వరగా గుర్తించడానికి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని యువతకు సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాహన తనిఖీలలో సరైన పత్రాలు లేని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 29 ద్విచక్ర వాహనాలు మరియు 4 ఆటోలను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

ప్రజలు తమ కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు, మాదకద్రవ్యాల విక్రయాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి. డి ఎస్ ఫి రమణా రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువత మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## దళిత మోర్చా జిల్లా అధ్యక్ష పదవికి నియామకం

### పార్టీ నాయకత్వానికి చంటి ప్రభు కృతజ్ఞతలు

### దళితుల సంక్షేమం, పార్టీ బలోపేతమే లక్ష్యమని వెల్లడి



**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సంగారెడ్డి జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్, జిల్లా అధ్యక్షుడు గోదావరి అంజిరెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో పాటు జిల్లా నాయకత్వానికి నూతన జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది చంటి ప్రభు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు పూర్తి అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. దళితుల సంక్షేమం, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు దళిత మోర్చా సంస్థను మరింత బలోపేతం చేస్తూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీని సంస్థాగతంగా మరింత బలపరచడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. దేశ సమైక్యత, జాతీయత, భారతీయ సంస్కృతి పరిరక్షణకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని పేర్కొంటూ, దేశభక్తి భావన ప్రతి భారతీయుడిలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని చంటి ప్రభు విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జగదీష్ పాటిల్, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తిరెడ్డి నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అశ్వంత్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎలయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొర్రా ప్రవీణ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి తేజ, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు మన్నె రవీందర్, బస్వరాజ్ పాటిల్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్, ఆందోల్ అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ కళాలి వినోద్ కుమార్ గౌడ్, కోర్పోల్ సర్పంచ్ సునీత ప్రవీణ్ రెడ్డి, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ భానుప్రసాద్, కార్తీక్ గౌడ్, రామాగౌడ్, సాయి, పతంగి సత్యనారాయణ, పుట్టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.